సూర్య
18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 24 డిసెంబర్ 2024 పేజీలు 8

# రాజ్యాంగంపై బీజేపీకి ఎటువంటి గౌరవం లేదు

## అమిత్ షా మనసులో మాటలనే బహిర్గత పరిచారు

## కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారత ప్రజాస్వామ్య అత్యున్నత వేదిక రాజ్యసభ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి యావత్ దేశ ప్రజలను అవమానించారని కృష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గొల్లు కృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై గాని అంబేద్కర్‌పై గాని బీజేపీ ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి గౌరవం లేదని, అందులో భాగంగానే అమిత్ షా మనసులో మాటను బహిర్గత పరిచారని అన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికో ఒక కులానికో ఒక రాష్ట్రాన్నికో ఒక ప్రాంతానికో 7



## సేవ, కరుణ, ప్రేమకు

# క్రిస్టియానిటీ ప్రతీక

- ప్రపంచమంతా జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్
- మైనారిటీ వర్గాల భద్రత, సంక్షేమానికి అండగా ఉంటాం
- గుంటూరులోని క్రిస్టియన్ భవనాన్ని త్వరలోనే పూర్తిచేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు

2



## పేదల బియ్యం బొక్కిన

# పేర్నిని వదలబోం



- సొంత గోదాములో జరిగిన స్కాంతో సంబంధం లేదా..?
- తప్పు చేయకుంటే రూ.1.70 కోట్లు ఎందుకు చెల్లించినట్లు..?
- 5000 బియ్యం బస్తాలు మాయం చేసినోళ్లును వదిలేదే లేదు 7
- ఇంట్లో మహిళల్ని కూడా రోడ్డుకీడ్చిన విధానం సిగ్గుచేటు
- తప్పు చేసిన ఏ ఒక్కర్నీ విడిచిపెట్టబోమన్న మంత్రి రవీంద్ర

## అర్జీల పరిష్కార నాణ్యతపై

# నోడల్ అధికారులు దృష్టిపెట్టాలి



- అర్జీలు రీఓపెన్ అయ్యే పరిస్థితి ఉండకూడదు
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 85 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

● 7 లో..

# గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- గుడివాడలో సందడి వాతావరణంలో జరిగిన డిప్యూటీ సీఎం పర్యటన
- వేలాదిమంది అభిమానులు రాకతో.. కోలాహలంగా మారిన హెడ్ వాటర్ వర్క్స్ పరిసరాలు
- మల్లాయపాలెం హెడ్ వాటర్ వర్క్స్ వద్ద డిప్యూటీ సీఎం పవన్‌కు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలు



వివరాలు 2లో...

క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలతో..
జుజ్జూరు గ్రామ పంచాయతీ
వీరులపాడు మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా

గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రియతమ నాయకులకు మా కృతజ్ఞతలు

ఎస్.కె. మీర్జావలీ
కార్యదర్శి
రమావతు రాము
వైఎస్సార్ సీపీ నాయకులు
రమావతు కోటి
సర్పంచ్, జుజ్జూరు
పాలకవర్గ సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది



# సేవ, కరుణ, ప్రేమకు క్రిస్టియానిటీ ప్రతీక

## విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రపంచమంతా పెద్ద ఎత్తున జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏసుప్రభువు జన్మించిన రోజున క్రిస్మస్ పండుగు జరుపుకుంటారని, లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాలులో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి పాస్టర్లకు ముఖ్యమంత్రి తినిపించారు. అనంతరం వేడుకలకు వచ్చిన వారిని ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

### ప్రభువు త్యాగాన్ని ఎల్లప్పుడూ స్మరించుకోవాలి

ప్రేమ, కరుణ, సేవకు ప్రతీక క్రిస్టియానిటి. స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఏసుప్రభువు స్ఫూర్తితో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి క్రిస్టియన్స్ మంచి చదువులు అందించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సేవలందించారు. పశువుల పాకలో పుట్టి, గొర్రెల కాపరిగా పెరిగి నిరాడంబరతను ప్రభువు చాటుకున్నారు. నమ్మినవారి కోసం బలిదానానికి కూడా వెనుకాడని క్రీస్తు గొప్పతనాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి. ఎల్లప్పుడూ ప్రభువు త్యాగాన్ని స్మరించుకుని శాంతి మార్గాన్ని అనుసరించి ప్రేమ తత్వాన్ని పెంచుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

### సంక్షేమం, భద్రతకు అండగా ఉంటాం

సమైఖ్య రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెమీ క్రిస్మస్, క్రిస్మస్ వేడుకులు జిల్లాల్లో కూడా చేయాలని ఆదేశాలు ఇచ్చాం. మైనారిటీ వర్గాల సంక్షేమానికి, భద్రతతకు ఎప్పుడూ అండగా ఉంటాము. సమైఖ్య రాష్ట్రంలో చర్చిపై దాడి జరిగితే నేను స్వయంగా వెళ్లి విచారణ చేశాను. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నియంత్రించాము. రాష్ట్ర విభజన తర్వాత కూడా క్రిస్టియన్ సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చామని, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందించామని అన్నారు. సేవా కార్యక్రమాలు చేసే ఒక్కో సంస్థకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశాం. గుంటూరులో క్రిస్టియన్ భవనానికి 2 ఎకరాలు కేటాయించి రూ.10 కోట్ల నిధులు కేటాయించాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం నిలిచిపోయింది. త్వరలోనే ఈ భవనాన్ని పూర్తి చేసి క్రిస్టియన్‌లకు అంకితం చేస్తాం. విజయవాడలోని సీఎస్ఐ సెయింట్ బాసిలికా చర్చికి రూ.1.5 కోట్లు ఇచ్చాం. క్రైస్తవ స్మశానవాటికల కోసం నిధులు మంజూరు చేశాం. ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా అండగా నిలుస్తాం. జెరూసలెం వెళ్లే వారికి మొట్టమొదటిసారి ఆర్థిక సాయం అందించే విధానానికి శ్రీకారం చుట్టాం. క్రైస్తవ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లు అందించడంతో పాటు ట్యూషన్ ఫీజులు రీయింబర్స్ చేశాం. కానీ క్రిస్టియన్ సంస్థలు ప్రారంభించిన ఎయిడెడ్ విద్యా సంస్థలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఎన్టీఆర్ కూడా గుంటూరు ఏసీ కాలేజీలోనే చదువుకున్నారు. పేదల పట్ల, ధర్మాన్ని నమ్మిన వారి పట్ల దేవుడు ఎల్లప్పుడూ ఉంటారు.

### క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు

రాష్ట్రంలో తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఉన్నాయి...వారసత్వ అప్పులు వెంటాడుతున్నాయి. గతంలో మూడు సార్లు సీఎంగా చేసినా ఇంత కష్టమనిపించ లేదు. తవ్విన కొద్దీ గత ప్రభుత్వం చేసిన తప్పులు, అప్పులు బయటపడుతున్నాయి.



అయినా పట్టుదలతో పోరాడుతున్నాం. మీరు నాకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చుతాను. క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తాం. చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తాం. నేను ఎప్పుడూ పేదల పక్షపాతిగానే ఉంటాను. పేదరికం లేని సమాజం కోసం ఆలోచిస్తున్నాను. స్వర్ణాంధ్ర విజన్ 2047లో మొదటి అంశం పేదరిక నిర్మూలన గురించి పొందుపరిచాం. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కలిసి పనిచేద్దాం' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.



శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కలసి ఉండటం, సంతోషంగా ఉండటం అంటేనే క్రిస్మస్ కు గుర్తు అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీస్తు మతాన్ని స్వీకరించకపోయినా క్రీస్తు తత్వాన్ని అనుసరిస్తారన్నారు. ప్రేమను పంచి, పగను తుంచాలని క్రీస్తు సూక్తిని పాటించే నేత మన ముఖ్యమంత్రి అని అన్నారు. క్షమాగుణం గల నేత మన ముఖ్యమంత్రి అని కొనియాడారు.



మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ఎమ్ డీ ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆనందంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. సమైక్యాంధ్రలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగేలా ఆదేశాలిచ్చారన్నారు. నా నియోజకవర్గంలో కొన్ని వేల చర్చిలకు అనుమతులు ఇవ్వడంతో పాటు వాటిని నిర్మించానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది పాస్టర్లకు, మౌజమ్స్ కు ఆర్థిక చేయూతనిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మైనార్టీలకు రూ. 5 కోట్ల ఖర్చు చేస్తే మా ప్రభుత్వ హయాంలో రూ. 70 కోట్ల ఖర్చు చేశామన్నారు. మైనార్టీలు, క్రిస్టియన్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రిస్టియన్ల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి రుణాలు అందించిన, అందిస్తున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమేనని బీసీ సంక్షేమ శాఖామాత్యులు ఎస్. సవిత అన్నారు. గత ప్రభుత్వం కేవలం మాటలు మాత్రమే చెప్పిందని, సీఎం చంద్రబాబు పాలనలో తనదైన మార్క్ చూపిస్తూ ప్రతి ఒక్కరి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పర్వదినం క్రిస్ మస్ అని అన్నారు. దైవ కుమారుడి త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. లోక రక్షకుడైన ఏసు ప్రభువు అందిరిపై తన చల్లని దీవెనలు అందించాలని కోరారు. చంద్రబాబు గతంలో గుంటూరులో రూ. 10 కోట్లు కేటాయించి క్రిస్టియన్ భవన్, చర్చి నిర్మాణానికి అంకురార్పణ చేశారని, కాని గత ప్రభుత్వం ఆ ఊసే మరిచిపోయి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో ఒక్క అడుగు కూడా పడలేదన్నారు. మళ్లీ అధికారం చేపట్టిన సీఎం చంద్రబాబు ఆగిపోయని క్రిస్టియన్ భవన్ కు మరోసారి రూ. 10 కోట్లు కేటాయించారన్నారు. క్రిస్టియన్ యువత ఆర్థిక స్వాలంభన సాధించడానికి ఒక్కోక్కరికి రూ. లక్ష రుణం అందిస్తున్న ప్రభుత్వం మనందరి ప్రభుత్వమని అన్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ప్రేమ, దయ, శాంతికి యేసు క్రీస్తు మార్గమని అని, ప్రతి ఒక్కరూ ప్రభువు మార్గంలో నడవాలని సూచించారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ తోనే క్రిస్టియన్ల సంక్షేమం, అభివృద్ధి సాధ్యం అని అన్నారు.. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అవిరళ కృషి చేస్తున్నారని కొనయాడారు..

ఎమ్మెల్యే గద్దే రామ్మోహనరావు మాట్లాడుతూ మైనార్టీ ల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే సీఎం చంద్రబాబు వారి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారన్నారు. ప్రేమ, కరుణ, సేవకు ప్రతీక అయిన ఆ దైవ కుమారుడి జన్మదినమే క్రిస్ మస్ అని అన్నారు. 2014-19 లో క్రిస్ మస్ కానుక అందించిన ప్రభుత్వం మనందరి ప్రభుత్వమన్నారు. మళ్లీ క్రిస్ మస్ కానుకను పునరుద్ధరించి అందరికి అందించి వారి కళ్లలో కాంతులు చూడాలన్న సీఎం చంద్రబాబు ఆశిస్తున్నారన్నారు. సీఎ చంద్రబాబుతోనే మైనీర్టీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

అనంతరం సీఎం చంద్రబాబు క్రిస్ మస్ కేక్ కట్ చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్లకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర ఉన్నతాధికారులు, నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.






# గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు

**నందివాడ, మేజర్ న్యూస్:** గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే దశగా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గుడివాడ రూరల్ మండలం కొత్త చౌటపల్లి గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం మధ్యాహ్నం పర్యటించారు. కొత్త చౌటపల్లి గ్రామంలోని మల్లయపాలెం హెడ్ వాటర్ వర్క్స వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కుటమీ నేతలు ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ ను చూసేందుకు వేలాదిగా అభిమానులు పోటెత్తడంతో వాటర్ వర్క్స ప్రాంగణమంతా కోలాహాలంగా మారింది. ముందుగా మల్లాయపాలెం త్రాగునీటి చెరువును పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అనంతరం వాటర్ వర్క్స వద్ద గల ఫిల్టర్ బెడ్ల పనితీరును కలెక్టర్ బాలాజీ, అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులు నిర్వహించిన నీటి శుద్ధి పరీక్షలను పవన్ కళ్యాణ్ ఆసక్తిగా తిలకించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా వ్యవస్థను తెలియచేసేలా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను పవన్ కళ్యాణ్ పరిశీలించి, అధికారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల పవన్ కళ్యాణ్ చొరవతో విడుదలైన రూ.2.27 కోట్లతో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో మరమ్మత్తులు చేసిన ఫిల్టర్ బెడ్ల ద్వారా సరఫరా అవుతున్న స్వచ్ఛమైన త్రాగునీటి నమూనాల ప్రదర్శనను అధికారులతో కలిసి పవన్ కళ్యాణ్ తిలకించారు. పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణమైన పవన్ కళ్యాణ్ కు కూటమినేతలు వీడ్కోలు పలకగా.. అభిమానులకు అభివాదం చేస్తూ ఆయన మంగళగిరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, జనసేన జిల్లా నాయకులు



పాలంకి సారథి, సందు పవన్, పెర్ని జగన్, బండి రామకృష్ణ, టిడిపి నాయకులు మళ్లీ పెద్ది సుబ్రమణ్యం, చేకూరు జగన్ మోహన్ రావు, లింగం ప్రసాద్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, జడ్పిటిసి గొల్ల రామకృష్ణ, గుడివాడ తాసిల్దార్ రామకోటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ హరిదాం నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిడి నటరాజన్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, పెద్ద సంఖ్యలో కూటమి నేతలు,నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కుమార్ రాజా





**పామర్రు డిసెంబర్ 23 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల ప్రాంగణంలో జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతా లకు అతీతంగా ప్రతి ఒక్కరు జరుపుకునే క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహా లతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అందరిపై ఆ ప్రభువు చల్లని దీవెనలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయా చర్చ్‌లలో కేకులను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలు చోట్ల బహుమ తులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని జమీ గొల్వేపల్లి గ్రామంలోని సిబిసిఎఎన్ సి చర్చి, అడ్డాడ గ్రామంలోని సిబిసిఎఎన్ సి చర్చి కురుమద్దాలి గ్రామంలోని ఆర్సిఎం చర్చి, రిమ్మనపూడి శివారు జేపీ గూడెం సిఎస్ ఐ చర్చి ప్రాంగణాల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాలువలను పరిశీలించిన డీసీ చైర్మన్ చంద్రశేఖర్

**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ :** దేవినేని వెంకట రమణ బ్రాంచ్ కెనాల్ను డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ సోమవారం కంచల మేజర్ కెనాల్ ను నీటి సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాసరావు ఏఈలు నాగరాజు,అనిల్ తో కలిసి కాలువల పరిస్తితిపై దృష్టి సారించి బండిపాలెం రెగ్యులేటర్ ఇతర రెగ్యులేటర్లను సందర్శించి ప్రస్తుతం తెలంగాణ చెరువు మాధవరం ట్యాంక్ నుంచి 450 క్యూసెక్కుల వస్తున్న నీరు దిగువన ఉన్న పొలాలకు సరిపోకపోవటంతో కనీసం 600 క్యూసెక్కులకు పెంచవల్సిందిగా ప్రభుత్వ విప్, శాసన సభ్యులు తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకెళ్లి నీటి సరఫరా చేయు పైఅధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ చంద్ర శేఖర్ గతో పాటు మన్నెం శ్రీనివాసరావు, గ్రామాల రైతులు పాల్గొన్నారు

## రైతులు జాగ్రత్తలు పాటించాలి



**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** రైతులు పంట పొలాలకు మందులు పిచికారి చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరమండల్ ఫెస్టిసైడ్ డిప్యూటీ మేనేజర్ ఆర్ ప్రాఫుల్ల పేర్కొన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి కోరమండల్ ఫెస్టిసైడ్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతులు మందులు పిచికారి చేసే సమయంలో తలకు హెల్మెట్ ధరించి చేతులకు గ్లౌజులు తొడిగి మందు పిచికారి చేయాలని సూచించారు. పొలాలకు పిచికారి చేసే పురుగుమందులు చిన్నపిల్లలకు దూరంగా ఉంచాలన్నారు. రైతులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఈ కిట్లను తొడిగి మందులు పిచికారి చేయాలని సూచించారు. 60 మంది రైతులకు సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎన్ శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం రవికుమార్, గ్రామ సర్పంచ్ కోలా శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

## ముళ్ళపూడిలో రెవెన్యూ సదస్సు నిర్వహణ




**పామర్రు డిసెంబర్ 23 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం ముళ్ళపూడి గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో మండల నోడల్ అధికారి ఎం.ఫణి ధూర్జటి, తహసిల్దార్ కె.నవీన్ కుమార్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కె.మహేష్ లతోపాటు మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, మండలంలోని వివిధ శాఖల అధికారులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సదస్సులో వివిధ సమస్యలకు సంబంధించి 11 అర్జీలు అందాయని తహసిల్దార్ నవీన్ కుమార్ తెలిపారు.

## గోశాల నిర్మాణానికి త్రయి కమిటీ సభ్యులు విరాళం




**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:** మండలంలోని మాగల్లు గ్రామంలోని ఏ ఎస్ ఎన్ సి సేవా ట్రస్ట్ ఎక్స్ అఫీషియో సభ్యులు కల్పన నందిరాజు ద్వారా గోశాల పునర్నిర్మాణానికి హైదరాబాద్ త్రయి సంస్థ ప్రతినిధులు కే ఎస్ కే మూర్తి, సత్యనారాయణ, నాగవర్ధని లు 50 వేల రూపాయల చెక్కును ఎన్ ఎస్ ఆర్ చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు ప్రకాష్ నందిరాజు, ట్రెజరర్ రాజా హనుమంతరావు వారి కార్యాలయంలో గోశాల నిర్వాహకులు అంగర రాంబాబుకి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

### ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, నేషనల్ కోఆపరేషన్ పాలసీలను ఉప సంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ డిమాడ్ చేశారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం వక్కలగడ్డ లో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు వ్యతిరేక జి వో ను మంటల్లో వేసి తగలబెట్టారు. అనంతరం సురేంద్ర నాథ్ బెనర్జీ మాట్లాడుతూ సందర్భంగా ఎన్డీఏ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలన సూత్రాలు కట్టుబడి పని చేయటం లేదని విమర్శించారు. తమ నిరసన తెలిపేందుకు ఢిల్లీకి పాదయాత్ర చేసిన రైతుల పై అణచివేత, బాష్ప వాయువు ప్రయోగాలు ఆపాలని, గౌతమ్ బుద్ధ నగర్ జైల్లో ఉన్న రైతులందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పంజాబ్,హర్యానాలోని ఏపీఎంసీ మార్కెట్ లో సేకరణను అడ్డుకోవడానికి కార్పొరేట్ చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆహార సబ్సిడీ పై నగదు బిల్లుని ప్రోత్సహించడం ద్వారా ఎఫ్సీఐ నిర్వీరం చేసే విధానాన్ని విరమించుకోవాలన్నారు. భారతదేశం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు లాభాలు చేకూర్చే ప్రయోజనాలు చేపడుతూ, కార్మికులకు, రైతాంగానికి నష్టదాయకమైన విధానాలను అమలు చేస్తుందని, ఆ విధానాన్ని ఆపాలని కోరారు. రైతులకు ఎంఎస్పిపి రుణమాఫీ, విద్యుత్ ప్రవేటీకరణ, లతో పాటు రైతులకు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మల్లుపెద్ది బోసు, నక్కా శ్రీను, దాసరి గోపాలకృష్ణ, కేసన సుబ్బారావు, దాసి దాసు,సిద్దాబత్తుల హేమాంజనేయ, ఆర్ ఎం పి శేషు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ దీపాలతో గృహాలలో క్రిస్మస్ కాంతులు

**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అంబేద్కర్ నగర్ లో బాల యేసు స్వరూపంతో పలు గృహాల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. చల్లపల్లి సాలిపేట ఆర్.సి.యం చర్చి ఫాదర్ బి. రవి కుమార్ ఆధ్వర్యంలో పలు గ్రామాల విశ్వాసులతో ఘంటసాలకు విచ్చేసి పలు గృహాలలో బాల యేసు స్వరూపంతో ప్రార్థనలు జరిపారు. విశ్వాసులు ప్రార్థన గీతాలు ఆలపించారు. ఫాదర్ రవికుమార్ క్రీస్తు శాంతి సందేశాలను వివరించారు. విశ్వాసులు గృహాల వద్ద విద్యుత్ దీపాలంకరణలతో క్రిస్మస్ స్టార్ లను ఏర్పాటు చేసుకున్నారు. యువకుడు శాంతా క్లాజ్ క్రిస్మస్ తాత వేషధారణ లో పలువురికి సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా శుభాకాంక్షలు తెలిపారు.

## గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ నుంచి సీడ్స్ అఫ్ గుడ్నెస్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ వ్యవసాయ వ్యాపార సంస్థ గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్, కిసాన్ దివస్ 2024కి దారితీసే బ్రాండ్ ఫిల్మ్‌ను ఆవిష్కరిం చింది. సీడ్స్ అఫ్ గుడ్నెస్ పేరుతో తీర్చిదిద్దిన ఈ చిత్రం, నిరంతరం మారుతున్న వాతావరణం పరిస్థితులు, తద్వారా మారిన వ్యవసాయ పరిస్థితుల నేపథ్యంలో మన దేశం యొక్క రైతులతో భుజం భుజం కలిపి నిలబడాలనే సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో పాటు గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ కార్పొరేట్ బ్రాండ్, కమ్యూనికేషన్స్ టీమ్‌చే రూపొందించబడిన సీడ్స్ అఫ్ గుడ్నెస్.. వ్యవసాయ కుటుంబాలను ఉద్ధరించడానికి గోద్రెజ్ అగ్రోవెట్ చేపడుతున్న విభిన్న కార్యక్రమాలను ప్రదర్శిస్తుంది.

## పరసా సాంబశివరావు మృతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** చైతన్య స్కూల్ బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ పరస సాంబశివరావు మృతి చెందాడు. అవనిగడ్డ రెండవ వార్డు కు చెందిన సాంబశివరావు సోమవారం ఉదయం విధి నిర్వహణలో భాగంగా నాగాయలంక మండలం నుండి స్కూల్ విద్యార్థులను తీసుకువస్తూ మార్గం మధ్యలో వక్కపట్లవారి పాలెం సమీపంలో గుండెపోటుకు గురికావడంతో బస్సు ను రోడ్ పక్కన ఆపి విద్యార్థుల ప్రాణాలను కాపాడి మృతి చెందాడు. మృతి చెందిన సాంబశివరావుకు భార్య కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, పలు పాఠశాలల యాజమాన్యం సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## నిందితులను శిక్షించాలని వైసీపీ డిమాండ్



**చందర్లపాడు, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:** మండలంలోని విభరింతల పాడు గ్రామం లో ఆదివారం రాత్రి రాత్రి ఇంట్లో వంటరిగా ఉన్న మహిళా పైపై జరిగిన సంఘటనపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహ న్రావు స్పందించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ కొత్త ప్రవీణ్ అనే తెలుగుదేశం నాయకుడు దాడి చేసి అత్యాచార ప్రయత్నం చేసి, అసభ్యకరంగా ప్రవర్తించి, భూతులు తిట్టి. మిమ్మల్ని ఎవరు కాపా డుతారో చూస్తానని బెదిరింపులు చేసాడు. గాయాల పాలైన బాధితురాలు నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందు తూ పోలీసులు కు సమాచారం తెలిపిన కానీ ఎవరు స్పందించలేదు.ఈ సమాచారం తెలుసుకున్న నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు బాధితులను అండగా నిలిచారు.బాధితులను పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళ్లి ఫిర్యాదు చేసి నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహ న్ రావు మీడియా తో మాట్లాడుతూ ఆదివారం నాడు జరి గిన ఘటనపై పోలీసులు ఇంతవరకు కూడా నిందితుడి పై చర్యలు తీసుకో లేదని అన్నారు. బాధి తులకు న్యాయం జరిగే వరకూ పోరాడాతామని, వారి కీ అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు మహిళలకు, రక్షణ కరువైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఈసారైనా పుల్లయ్యకి నామినేటెడ్ పోస్టు దక్కేనా?



**విజయవాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ స్థాపించిన దగ్గర్నుంచి అంటే 1983 నుంచి పార్టీని అంటిపెట్టుకుంటూ ఎన్ని కష్టాలు నష్టాలు చవిచూసి, ఎంత మంది ప్రలోభాలు పెట్టిన తాను పార్టీ మారనని తన జీవితం పార్టీకే అంకితం అని పార్టీకి సేవ చేస్తున్న పెండ్రాల పుల్లయ్యకు ఈసారి నామినేటెడ్ పోస్ట్ దక్కుతుందని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. ఇటీవల మంత్రి నారా లోకేష్‌ను పుల్లయ్య కలిసినప్పుడు ఆయన మాట్లాడుతూ తాత పార్టీ స్థాపించిన దగ్గర నుంచి పార్టీతోనే ఉన్నారు.. ఈసారి మీకు తప్పకుండా న్యాయం చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

## దేశ ఆర్థిక ప్రగతికి మాజీ ప్రధాని పీవీ కృషి ఎనలేనిది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భారతదేశ ఆర్థిక ప్రగతికి పీవీ నరసింహారావు కృషి మరువలేనిది అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం భారత మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి వెంకట్రామ్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. పీవీ నరసింహారావు అపర చాణక్యుని గా, ఆర్థిక వేత్తగా అనేక సంస్కరణలు తెచ్చి దేశాభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, టీఎన్టీయూసీ నాయకులు వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కర్రా సుధాకర్, మొగల్ మురాద్, బడే సుబ్బారావు, దామెర్ల సతీష్, యలవర్తి ఆది, గరికపాటి హరిబాబు, యలవర్తి చిన్నా, పాండురంగారావు, నరహరి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## సిబియం చర్చి నిర్మాణానికి విక్కుర్తి ఆర్థిక సాయం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాగాయలంకలోని సీబీఎం చర్చి పునర్నిర్మాణానికి పారిశ్రామికవేత్త, విక్కుర్తి వీర రాఘవయ్య ట్రస్టు అధ్యక్షుడు విక్కుర్తి శ్రీనివాస్ రూ.25000 ఆర్థిక సాయం అందించారు.. చర్చి పునర్నిర్మాణానికి నిధులు చాలక స్లాబ్ దశలో నిర్మాణ పనులు నిలిచిపోగా సంఘ పెద్దలు బందేల నాగబాబు, సోమేశ్వర రావులు సంఘస్తులతో కలసి శ్రీనివాస్ కు పరిస్థితి వివరించగా ఆయన వెంటనే స్పందించి తన వంతు సాయంగా రూ 25000మొత్తాన్ని సోమవారం అందచేసారు.. ఈ సందర్భంగా సంఘస్తులు కొల్లూరు జీవన్ రాజు, బందేల శశిరేఖ, వీర రాఘవమ్మ, రత్నం, శీలి వాణి, నాగమణి, నలుకుర్తి చిన్నమ్మాయి శ్రీనివాసుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోల్డెన్ బడ్స్ స్కూలులో ఘనంగా పింక్ డే సంబరాలు



**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:** పట్టణములో సీఎం రోడ్డులోన్న గోల్డెన్ బడ్స్ ఇంగ్లీషు మీడియమ్ హైస్కూలులో సోమవారం నాడు పింక్ డే సందర్భముగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పింకు డ్రస్సు వేసుకొని ఉత్సాహముగా ఆట పాటలతో పింక్ డే సంబందించిన అభినయ గీతాలు, యాక్షన్ పాటలతో సంతోషముగా ఆనందించారు. స్కూల్ మొత్తము పింక్ మెటీరియల్ తో అలంకరించారు. ఈ కార్యక్రమములో పాఠశాలల డైరెక్టర్ డాక్టరు పగిడిపల్లి మణి ఆనంద్, డీన్స్ పగిడిపల్లిరత్న వినోద్, దీప జాన్సీ, లక్ష్మి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఎంతో అభినందించారు

# మీకోసంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జేసీ






**మచిలీపట్నం,మేజర్ న్యూస్ :** జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సోమవారం కలెక్టరేట్లో మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం పనిచేసే పారదర్శకత సమర్ధవంతమైన జవాబుదారీ పరిపాలన అందించడం ముఖ్య ఉద్దేశంతో ఈనెల 19 నుంచి 25 వరకు ప్రశాసన్ గావ్ సప్తహ్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి, పరిష్కరించబడిన ప్రజల సమస్యలకు సంబంధించి సక్సెస్ స్టోరీస్ ఈనెల 25 లోగా సమర్పించాలన్నారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) చాలా ఎఫెక్టివ్ గా నిర్వహిస్తున్నట్లు, అదే మాదిరిగా మండల స్థాయిలో నిర్వహించాలని మండల తాసిల్దార్లకు వీసీ ద్వారా సూచించారు. మీకోసంలో అర్జీదారులను గౌరవించి సరైన సీటింగ్, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని,వారి సమస్యలు ఓపికతో విని పరిష్కార చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లకు సూచించారు. సోమవారం ఉదయం 10 కల్లా మండలాల్లో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరు తీసుకుని రిపోర్టు చేయాలన్నారు. ప్రజల నుండి అర్జీలు ఎక్కువగా ఆస్తులకు సంబంధించిన సమస్యల మీద వస్తున్నాయని, కావున ఆస్తులకు సంబంధించి పార్టిషన్స్, వీలునామా వంటి అంశాలలో తాసిల్దార్లు తగిన అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సబ్ రిజిస్ట్రార్లు ఇందుకు సహకరించాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఒక్కొక్క జిల్లా అధికారి ఒక్కొక్క చెట్టును నాటాలని, సంరక్షణ చర్యలు తీసుకోవాలని, చెట్టు పేరుతో బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 28న ఉమ్మడి కృష్ణాజిల్లాలో one man commission on SC sub classification విజిట్ ఉంటుందని, కావున వివిధ శాఖల అధికారులు నిర్దేశించిన ప్రొఫార్మాలో సమాచారం సమర్పించాలన్నారు. దీనిని క్రోడీకరించి కమిషన్ ముందు ప్రజెంట్ చేయడం జరుగుతుందన్నారు. తొలిత జాయింట్ కలెక్టర్ జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంస్థ, నేషనల్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో దివ్యాంగ లబ్ధిదారులకి స్వయం ఉపాధి కోసం రూ.5 లక్షల చెక్కు అందజేయగా, ఈ మొత్తాన్ని లబ్ధిదారు నెలకు 9666ల చొప్పున తిరిగి చెల్లించవలసి ఉంటుందని జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కామరాజు తెలిపారు.

**మీకోసం అర్జీలలో..** బందరు మండలం గోకవరం గ్రామానికి చెందిన మంచం మీద నుండి లేవలేని స్థితిలో ఉన్న దివ్యాంగురాలు చిట్టిప్రోలు హిమబిందుకు ప్రస్తుతం వికలాంగ పింఛను 6 వేలు వస్తున్నదని, దీనిని 15 వేలకు పెంపు చేసి మంజూరు చేయాలని కోరుతూ తల్లి హిమబిందు మీకోసం లో అర్జీ సమర్పించారు. గుడివాడకు చెందిన వృద్ధ దంపతులు అల్లాడ నాంచారయ్య తన కొడుకు తమ బాగోగులు చూడడం లేదని న్యాయం చేయాలని కోరుతూ తన భార్యతో కలిసి మీకోసంలో అర్జీ సమర్పించారు. అర్జీ స్వీకరించిన డిఆర్ఓ సంబంధిత ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి వీరి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర్ రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మెప్మా పీడీ పీ. సాయిబాబు, సివిల్ సప్లై డిఎం పద్మాదేవి జేసి తో కలిసి అర్జీలు స్వీకరించగా, డీఎస్ఓ వి పార్వతి ఐ సి డి ఎస్ పి డి ఎస్ సువర్ణ హౌసింగ్ పీడీ ఎస్ వెంకట్రావు టి సి హెచ్ ఎస్ డాక్టర్ జయ కుమార్, జిల్లా ట్రెజరీ డిడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రవితేజ స్కూల్ ప్రిన్సిపాల్‌కు విజ్ఞాన గురుపురస్కార్ ప్రధానం



**కోడూరు మేజర్ న్యూస్:** రీఛార్జ్ బ్యాటరీ పితామహుడు డాక్టర్ చివుకుల హనుమంతరావు స్మారకార్థం సుగుణ సైన్సు అకాడమి గుంటూరు వారు గత 13 సంవత్సరాలుగా సైన్సు విభాగంలో ప్రతిష్టాత్మకంగా అందజేసే గురు పురస్కార్ అవార్డులను ఆదివారం గుంటూరు హిందూ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ కె. రామమోహనరావు, ప్రిన్సిపాల్ కొరివి అనిల్ కుమార్‌ను సన్మానించి, మెమెంటో అందజేశారని రవితేజ పాఠశాల డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్, ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో గుర్తించడం అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఆధార్ సెంటర్ ప్రారంభం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని రామచంద్రాపురం గ్రామ సచివాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ చీమలపాడు, కృష్ణారావు పాలెం, రామచంద్రపురం పరిసర ప్రాంత ప్రజలు ఆధార్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఉన్నత అధికారుల తో మాట్లాడి ఈ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆధార్ కేంద్రంలో ఆధార్ సేవలు కొత్త ఆధార్ కార్డులు పేర్లు చేర్పులు, మార్పులు, ఫోన్ నెంబర్ లింకు చేసుకోవటానికి సేవలు వినియోగించుకోవాలని కోరారు

## మంచి అలవాట్లతో.. మందులు లేని ఆరోగ్యం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మిత ఆహారం, సమీక్ష క్యాలరీలు మందులు లేని ఆరోగ్యం కలుగచేస్తాయని యోగ ప్రభ వైద్యశాల ప్రధాన వైద్యులు డా.రాజా రవికిరణ్ అన్నారు. స్థానిక గాంధీనగర్ వాకర్స్ భవనంలో ఉదయపు నడక మిత్రమండలి, మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో డా. రాజా రవి కిరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మందులు అవసరంలేని వృద్ధాప్యం అనే అంశంపై ప్రసంగించారు. కన్ను, ముక్కు, చెవులు, గుండె మొదలగు అవయవాలకు సంబంధించిన సమస్యలకు సులభమైన పరిష్కారాలు సూచించారు. దాతృత్వం, సమభావం, సత్యభాషణ, క్షమాగుణం మానసిక ప్రశాంతతను కలుగజేస్తాయన్నారు అనంతరం 2025 సంవత్సరానికి అధ్యక్షులుగా జల్లు మురళీనాథ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొనడమైనది. మిత్ర మండలి అధ్యక్షులు కారుమూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి జల్లు మురళీనాథ్, కోశాధికారి వేద నరసింహం, వాకర్స్ జిల్లా పూర్వ డిప్యూటీ గవర్నర్ వై జగన్మోహన రావు, పూర్వ అధ్యక్షుడు లంకిశెట్టి తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వీరబాబుకు మాజీ మంత్రి ఉమా శుభాకాంక్షలు



**నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు ని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ (లెఫ్ట్ కెనాల్) చైర్మన్ కోట వీరబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం గొల్లపూడి కార్యాలయంలో కలిసిన వీరబాబు ను మాజీ మంత్రి దేవినేని ఉమా దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నేతలు మేకల సుధాకర్ బాబు ఉన్న నరసింహారావు షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ..

### యేసే జవాబు అధినేత పరిశుద్ధ రాజు

మొవ్వ (డిసెంబర్ 23) మేజర్ న్యూస్ : మానవసేవే మాధవ సేవగా భావించి దీన స్థితిలో ఉన్న కడు పేదలకు సేవ చేసి క్రీస్తు ఆశీర్వాదాలు పొందాలని యేసే జవాబు సంస్థ అధినేత, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వి. పరిశుద్ధ రాజు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక లైఫ్ గీవర్స్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఈ పరిసర ప్రాంతాల్లో కడు దీనస్థితిలో దుర్భర జీవితం గడుపుతున్న వారికి ఆదుకుని సాయం అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఏడాది క్రిస్మస్ కానుకగా 3000 మందికి బకెట్లు అందిస్తున్నామన్నారు. అలాగే మూడు హాస్టల్లో ఉంటున్న విద్యార్థులతో పాటు విజయవాడ నగరంలో భిక్షాటన చేస్తున్న వారికి దుస్తులు అందించడం జరిగింది అని తెలిపారు. ప్లాట్ఫారం మీద నివసిస్తున్న వారికి 150 రగ్గులు అందించడం



జరిగిందని పదిమంది విద్యార్థులను ఉన్నత చదువులు చదివిస్తున్నామని తెలిపారు. 200 మంది వృద్ధులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తద్వారా క్రీస్తు ఆశీర్వదించబడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సేవ దృక్పథంతో పని చేసి ఏసుక్రీస్తు కృపకు పాత్రులు కావాలని పరిశుద్ధ రాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధి అమ్మని పాల్గొన్నారు.



### సీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో "80" ఫిర్యాదులు

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 80 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 33, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు 6, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 01, భూవివాదాలకు 20,, వివిధ మోసాలకు 3, దొంగతనాలకు 02, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధం చినవి 15, మొత్తం 80 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## డివిఆర్ హాస్పిటల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

నందిగామ, డిసెంబర్ 23, మేజర్ న్యూస్: పట్టణంలోని దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిలుగా ఆర్డీవో కె బాలకృష్ణ, సీఐ వైవిఆర్ నాయుడు, హాస్పటల్ సూపర్నెంట్ సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర అంగన్వాడీ



విభాగ ప్రధాన కార్యదర్శి ఇంటి మాల ప్రవీణ, డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషదాయకం డిసెంబర్ నెల అంటేనే సంబరాలు ప్రారంభమవుతాయి.దేవాది దేవుడు మానవ రూపంలో ఈ లోకానికి రావడం తనని తాను తగ్గించుకొని ఈ లోకాన్ని సృష్టించిన దేవుడు బంగారు భవనంలో జన్మించవచ్చు ఎంతో మంచి ప్రదేశం లో జన్మించవచ్చు కానీ ఒక పశువుల తొట్టెలో జన్మించడంలోనే అర్థం చేసుకోవచ్చు దేవుని తగ్గుదల ఎలా ఉన్నదని, క్రీస్తు రూపం ప్రేమ,దయ,సేవ అని వీటిని అనుసరించు వాడే క్రైస్తవుడని ఈ సందర్భంగా తెలియజేశారు. పరిశుద్ధాత్మ ద్వారా ఆయన జన్మించారని అది గ్రంథాలలో వ్రాయబడినదని, ఒక గ్రామం కాదు ఒక ప్రాంతం కాదు ఒక రాష్ట్రం కాదు ఒక దేశం కాదు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో అన్ని భాషలు మాట్లాడే వారు అన్ని కులాలు, మతాలు,జాతుల వారు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని కేక్ కటింగ్ నిర్వహించి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.




# స్పందన మానసిక వికాస కేంద్రంలో సెమీ క్రిస్మస్

### మానసిక దివ్యాంగులకు సేవలు చెయ్యడమంటే మాటలతో చెప్పలేం.

### గన్నవరం ప్రభుత్వ హాస్పటల్ డైరెక్టర్ బుస్సే నాగప్రసాద్

గన్నవరం, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ : గన్నవరం మండలం దావాజీగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో సోమవారం సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ఆర్గనైజింగ్ సెక్రటరీ, గన్నవరం ప్రభుత్వ హాస్పటల్ డైరెక్టర్ బుస్సే నాగప్రసాద్ మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ సందర్భంగా స్పందన మానసిక వికాస కేంద్రంలో దివ్యాంగుల మధ్యలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మానసిక దివ్యాంగులకు సేవలు చెయ్యడమంటే మాటలతో చెప్పలేమని అలాంటి గొప్ప సేవలను గన్నవరం ప్రాంతంలో స్పందన అందించడం చాలా అద్భుతమని ఈ సందర్భంగా సంస్థ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్‌కు నాగప్రసాద్ అభినందనలు తెలిపారు. స్పందన చేస్తున్న సేవాకార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతామని భవిష్యత్తులో గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకటరావు ఆశీస్సులతో సంస్థకి అండగా ఉంటామని నాగప్రసాద్ అన్నారు. గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళ




అధ్యక్షురాలు మేదేపల్లి రమాదేవి మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సేవలు కొన్ని సంవత్సరాలుగా చూస్తున్నామని, మరిన్ని సేవలు చేసే భాగ్యం సంస్థ కి కలగాలని అమె అన్నారు. దివ్యాంగులకే కాకుండా ఎంతోమందికి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అండగా నిల్చుస్తుందని రమాదేవి ప్రశంసించారు. సెమీ క్రిస్మస్ విశిష్టతను పలువురు తెలియజేసారు. ఇటీవల గన్నవరం ప్రభుత్వ హాస్పటల్ డైరెక్టర్ గా నియమితులై బుస్సే నాగప్రసాద్ ని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ తరుపున సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గన్నవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్, సీనియర్ నాయకులు దేవపల్లి ప్రదీప్, స్పందన సిబ్బంది పాల్గొన్నారు.



### శాంతి ప్రేమ దయ మార్గములో నడవాలి

### ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు యేసు చూపిన శాంతి మార్గంలో నడవాలని ఎంపీడీవో మరియా దేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మరియా దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి, సర్పంచ్ గౌర్రుముచ్చు ఉమ లు పాల్గొని కేక్ కట్ చేసి సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పంచాయితీ సర్పంచులు ఎంపిటీసీ సభ్యులు మండల పరిషత్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొని పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### ఎస్ వి ఎల్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు




అవనిగడ్డ, మేజర్ న్యూస్ : ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో నేటి యువత నడవాలని ఎస్ వి ఎల్ క్రాంతి విద్యాసంస్థల డైరెక్టర్ ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక ఎస్ వి ఎల్ విద్యాసంస్థలలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం జరిగిన సెమీ క్రిస్టమస్ వేడుకలలో పాస్టర్ రాజారావు, జోయల్ తో పాటు పలువురు క్రైస్తవ పెద్దలు పాల్గొని క్రీస్తు గీతాలను ఆలపించి, క్రీస్తు బోధనలు వివరించారు. ఏసుక్రీస్తు మార్గం ప్రపంచ మానవాళికి అనుసరణీయం అని సూచించారు ఈ సందర్భంగా విద్యాసంస్థలలో క్రిస్మస్ ట్రీ ఏర్పాటు చేయగా క్రిస్మస్ తాత వేషధారణ విద్యార్థులను ఆకట్టుకుంది. క్రిస్మస్ ను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణం రంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.వి నాగేశ్వరరావు అధ్యాపక, ఇతర సిబ్బంది విద్యార్థి నీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ఘనంగా సెమీ క్రిస్మస్




మచిలీపట్నం, మేజర్ న్యూస్ : జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని, కేక్ కట్ చేసి, క్యాండిల్ లైటింగ్ సర్వీస్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు యొక్క శక్తివంతమైన త్యాగం కరుణ ద్వారా దైవిక సహాయం పొందగలమని అన్నారు. స్థానిక సంఘ సభ్యులు క్రిస్మస్ గేయాలు ఆలపించారు. తొలుత జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని స్వాగతం పలికి, అనంతరం వందన సమర్పణ గావించారు.ఈ కార్యక్రమంలో దైవజనులు ఐపీసీ కరుణ్ కుమార్ అధ్యక్షత వహించగా, దైవజనులు అప్పికట్ల జాషువా, సురేష్ ఐ వి ఎం, డాక్టర్ కిరణ్ పాల్, సుదర్శన్ మోజెస్, సుకుమార్ తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## రైతుని గౌరవించడం ప్రతీ ఒక్కరి బాధ్యత



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అహర్నిశలు శ్రమించి పండించిన పంట ద్వారా అందరి కడుపు నింపే అన్నదాతను గౌరవించడం ఆదరి బాధ్యత అని చల్లపల్లికి చెందిన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ బి సురేష్ అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో పలువురు రైతులను ఘనంగా సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీ కృష్ణ, రీజనల్ ఇన్చార్జి రాజేష్ బాబు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డి సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు తూర్పు లంకపల్లి గ్రామస్తులు అద్దంకి రామాంజనేయులు, గువ్వా బత్తిన బాలకృష్ణ, శ్రీకాకుళం గ్రామస్తుడు గరికిపాటి శ్రీనివాసరావులను పూలమాలలు, శాలువాలతో రైతులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమములో ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సోనియా బాయి, ప్రైమరీ ఇన్చార్జి ఎస్తేరు రాణి, డీన్ రమ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీని రెవెన్యూ గ్రామంగా విభజన చేయాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాలపాలెం గ్రామ పంచాయతీని రెవెన్యూ గ్రామంగా విభజన చేయాలని సర్పంచ్ ధోనే రజిని సోమవారం గ్రామసభలో తహసిల్దార్ బి విజయ ప్రసాద్ కి అర్జీ అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మచిలీపట్నం ఉత్తర్వులు ఆర్ఓసి నెంబర్ 9340 / 56 బి, 23/02/1958 న నూతన పంచాయతీగా ఏర్పడిన, అయినప్పటికీ ఆర్ఓసి నంబర్ 13736 / 75ఎస్1 తేదీ 18 /5/ 1976 న నోట్ ఫై చేయడం అయినది. కానీ నాటి నుంచి నేటి వరకు ఘంటసాలపాలెం పంచాయితీ ఘంటసాల రెవెన్యూ గ్రామంగానే కొనసాగుతుందని ఎన్నిసార్లు పై అధికారులకు విన్నవించిన దాన్ని పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన చెందారు. మా యొక్క పంచాయితీకి సరిగా ఆర్థిక వనరులు లేవని ఘంట సాలపాలెం పరిధి ఎక్కువగా ఉన్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకో లేకపోతున్నామని ఆమె తెలిపారు. అలాగే మాకు రావాల్సిన రెవెన్యూ స్టాంప్ వగైరాలు తదితరాలు మాకు రావటం లేదన్నారు. కావున సదరు ఘంటసాల పాలెం గ్రామపంచాయతీని ఘంటసాల నుంచి గ్రామ పంచాయతీకి విభజన సేవలందిగా తహసిల్దార్ బి విజయ ప్రసాద్ ను ఆమె కోరారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



**జగ్గయ్యపేట,డిశంబర్ 23, మేజర్ న్యూస్ :** పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలవాల లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం గణితవధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అక్షయ, నందిని గణితావధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్జిఎస్ కాలేజీ విశ్రాంత గణిత అధ్యాపకులు ఎస్ ఈశ్వరయ్య శెట్టి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు చేసిన గణితావధాన కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ ను కూడా తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమ పాఠశాలలోని మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు బి కరుణాకర్ రెడ్డి, మురుకుట్ల హనుమం తరావు, భూక్యా కల్పన, మాళావతు రాజి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ పోటీలకు కృష్ణా వర్శిటీ జట్టు ఎంపిక

### కృష్ణా యూనివర్శిటీ జట్టును ప్రకటించిన వర్శిటీ రెక్టార్ ఆచార్య మండవ బసవేశ్వరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చెన్నై, ఎస్.ఆర్.ఎం. యూనివర్శిటీలో ఈ నెల 26వ తేదీ నుంచి జరుగబోయే దక్షిణ భారతస్థాయి అంతర విశ్వవిద్యా లయాల యువజనోత్సవాలలో పాల్గొనబోయే కృష్ణా యూనివర్శిటీ జట్టును వర్శిటీ రెక్టార్ ఆచార్య మండవ బసవేశ్వరరావు సోమవారం ప్రకటించారు. కె.బి.ఎన్ కళాశాలలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆయన కళాశాలలు పాల్గొనే పోటీల అంశాల వివరాలతో కూడిన జాబితాను విడుదల చేసారు. కె.బి.ఎన్ కళాశాలలో ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించిన కృష్ణా తరంగ్ పోటీలలో గెలుపొందిన కళాశాలల విద్యార్థులతో ఈ బృందాన్ని తయారుచేసినట్లు చెప్పారు. మొత్తం 58 మందితో కూడిన జట్టు ఈ నెల 25వ తేదీన చెన్నై బయలుదేరుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ కె.రామకృష్ణ సమావేశంలో పాల్గొన్నారు.

**సౌత్ జోన్ కి ఎంపికైన కళాశాలలు:**

**కె.బి.ఎన్ కళాశాల:** ఒన్ యాక్ట్ ప్లే, స్కిట్, మైమ్, వెస్ట్రన్ వోకల్ సోలో, వెస్ట్రన్ ఇన్ స్ట్రుమెంటల్ సోలో, వెస్ట్రన్ గ్రూప్ సాంగ్

**పి.బి.సిద్ధార్థ:** ఫోక్ ఆర్కెస్ట్రా, ఫైన్ ఆర్ట్స్ (మెహందీ, రంగోలీ), క్లాసికల్ ఓకల్ సోలో, క్లాసికల్ ఇన్ స్ట్రుమెంటల్ సోలో, లైట్ ఓకల్, గ్రూప్ సాంగ్, క్లాసికల్ డ్యాన్స్,

**సిద్ధార్థ మహిళా కళాశాల:** ఫోక్ డాన్స్, వకృత్వం

నలంద కాలేజీ క్విజ్, డిబేట్, క్లే మోడలింగ్, ఇన్స్టలేషన్, ఆన్ స్పాట్ పెయింటింగ్, స్పాట్ ఫొటోగ్రఫీ, కార్టూనింగ్, కొలేజ్, పోస్టర్ మేకింగ్, మిమిక్రీ

# శిథిలమైన వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కోరిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు డిసెంబర్ 23 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ సమస్యలను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. సోమవారం పవన్ కళ్యాణ్ పెనమలూరు మండలం గొడవర్రు నుండి తోట్లవల్లూరు మండలం రొయ్యూరు వరకు ఏర్పాటు చేస్తున్న రహదారిని పరిశీలించేందుకు విచ్చేశారు. గతంలో ఆయన ఈ రహదారి నిర్మాణానికి రూ.3.75 కోట్లు మంజూరు చేయగా ఆ నిధులతో చేపట్టిన పనులను పరిశీలించేందుకు ఆయన విచ్చేయగా ఎమ్మెల్యే కుమార్ రాజా ఆయన కలిశారు. ఈ సందర్భంగా కుమార్ రాజా పెదపారుపూడి మండలం యలమర్రు నుండి చినపారుపూడి వెళ్లే రహదారిలో గల బ్రిడ్జి, తోట్లవల్లూరు మండలం రొయ్యూరు శివారు ఏనుగుల కోడు మురుగు కాలవపై వంతెన, మొవ్వ మండలం కాజ వద్ద ఐనంపూడి డ్రైన్ పై గల బెయిలీ బ్రిడ్జి శిథిలావస్థకు చేరిన పరిస్థితులను పవన్ కళ్యాణ్ కు వివరించారు. ఈ వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించాల్సిందిగా ఎమ్మెల్యే కుమార్ రాజా కోరగా అందుకు పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



### పైడమ్మ తల్లి భక్త బృందం ఆధ్వర్యంలో

# భక్తులకు అల్పాహారం



**పెడన,మేజర్ న్యూస్ :** పెడన పట్టణ గ్రామ ప్రజల ఇలవేలుపు గ్రామ దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారం తొమ్మిదో రోజు సందర్భంగా రైల్వే గేట్ దగ్గర రామాలయం దగ్గర పైడమ్మ తల్లి భక్తులకు పైడమ్మ తల్లి భక్త బృందం వారు దాతలు సహకారంతో 3000 మందికి అల్పహారం జిలేబి టమాటా రైస్ కుర్మా ఏర్పాటు చేసి భక్తులకు అందించటం జరిగిందని బయట బృందం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ జాతర మహోత్సవాలు 9వ రోజు ఎంతో ప్రసిద్ధి చెందడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా భక్తులు తరలి రావటం జరుగుతున్న నేపథ్యంలో ఈ యొక్క అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ జాతర మహోత్సవాలలో పోలీస్ సిబ్బందికి 250 మందికి, విలేకరులకు, పైడమ్మ తల్లి ఎండోమెంట్ సిబ్బందికి జిలేబి టమాటా రైస్ కూర్మా వాటర్ బాటిల్ కూడా అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పైడమ్మ భక్త బృందం సభ్యులు తదితరులు ఉన్నారు.

## దేశానికి వెన్నుముక రైతాంగం



**చల్లపల్లి మేజర్ న్యూస్:** దేశానికి వెన్నుముక రైతులనీ, జాతీయ రైతుదినోత్సవం సందర్భంగా రైతులను సన్మానించుకోవటం అభినందనీయమని రైతు సంఘం నేతలు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, యద్దనపూడి మధులు అన్నారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రైతుదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పది మంది రైతులను పూలమాలలు, దుశ్శాలువా లతో ఘనంగా సత్కరించి రాత్రివేళ పొలాలకు వెళ్లినపుడు ఉపయోగపడేలా పెద్ద టార్చిలైటులను బహూకరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాయపాటి రాధాకృష్ణ, కార్యదర్శి కస్తూరి ప్రసాద్, కోశాధికారి ముమ్మనేని నానిల పర్యవే క్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి నర్రా సాయి బాబు, జిల్లాసభ్యులు టి.సాంబ శివరావు, వరదా హరిగోపాల్, దోనేపూడి గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాల భైరవుని ఆరాధిస్తే సకల దోషాలు నివారణ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కాలభైరవుని ఆరాధిస్తే సకల గండాలు తొలగిపోతాయని, అష్టమి రోజున కాలభైరవుని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు తెలిపారు. సోమవారం ఉదయం హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో విశేషంగా కాలభైరవ స్వామి పూజలు నిర్వహించారు. వాహన గండాలు, ప్రమాదాలు, నవగ్రహ దోషాలు తొలగిపోతాయన్నారు. అలాగే శ్రీ మల్లన్న స్వామికి ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు విశేషంగా అభిషేకాలు జరిగాయి. మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నదానం జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ పరమేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. ఈ రోజు తెలంగాణా రాజక జన సేవా సంఘం అధ్యక్షుడు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ముప్పు భిక్షపతి స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. శంకర మల్లిఖార్జున శర్మ, చందా మల్లేషు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కార నాణ్యతపై నోడల్ అధికారులు దృష్టిపెట్టాలి



**అర్జీలు రీఓపెన్ అయ్యే పరిస్థితి ఉండకూడదు**

**జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 85 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** సుపరిపాలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చిన అర్జీల పరిష్కార నాణ్యతపై నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి పాల్గొన్నారు. తొలుత పీజీఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధించి రిసెప్షన్, సమాచార కౌంటర్‌తో పాటు రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, ఆధార్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 85 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 42, మునిసిపల్, పట్టణాభివృద్ధికి సంబంధించి 8, పోలీస్ శాఖకు సంబంధించి 7 అర్జీలు వచ్చాయి. ఏపీసీపీడీసీఎల్, డీఆర్‌డీఏ, సహకార శాఖలకు నాలుగు చొప్పున అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్, విద్య, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలకు రెండు చొప్పున, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు, బీసీ సంక్షేమం, పౌర సరఫరాలు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, ఇంటర్మీడియెట్ విద్య, ఉపాధికల్పన, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రహదారులు-భవనాలు, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి.. అర్జీదారుడు సంతృప్తి వ్యక్తం చేసేలా సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

**విజయవంతంగా చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు**

జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్మీ కంపోస్ట్ అమ్మకపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామపంచాయతీ చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం ద్వారా తయారుచేసిన వర్మి కంపోస్టు విక్రయాలను పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా కిలో వర్మి కంపోస్ట్ ప్యాకెట్ రూ. 20కు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. అరకిలో, కిలో, రెండు కిలోల ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. మొక్క వేగంగా, ఆరోగ్యవంతంగా పెరిగేందుకు వర్మీ కంపోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతోందని.. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు విజయవంతంగా నడుస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పేదల బియ్యం బొక్కిన పేర్ని నానిని వదలబోం

**సొంత గోదాములో జరిగిన స్కాంతో సంబంధం లేదా..?**

**తప్పు చేయకుంటే రూ.1.70 కోట్లు ఎందుకు చెల్లించినట్లు..?**

**5000 బియ్యం బస్తాలు మాయం చేసినోళ్లును వదిలేదే లేదు**

**ఇంట్లో మహిళల్ని కూడా రోడ్డుకీడ్చిన విధానం సిగ్గుచేటు**

**తప్పు చేసిన ఏ ఒక్కర్నీ విడిచిపెట్టబోమన్న మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేదల బియ్యాన్ని బొక్కేసి తప్పించుకు తిరుగుతున్న మాజీ మంత్రి పేర్ని నానిని వదిలిపెట్టే ప్రశక్తే లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తన సొంత గోదాములో 5000 బస్తాల బియ్యాన్ని పక్కదారి పట్టించిన పేర్ని నాని తప్పించుకుని తిరుగుతున్నాడని ధ్వజమెత్తారు. పేర్ని నాని గోదాములో మాయమైన బియ్యంపై పూర్తి విచారణ జరిపిస్తామన్నారు. ఎంత మంది దోషులున్నా అందరినీ శిక్షించి తీరుతామన్నారు. పోలీసుల విచారణకు సహకరించకుండా తన మేనేజర్ ద్వారా హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ వేసి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు. మాయమైన బియ్యానికి అడగకుండానే రూ. 1.70 కోట్లు ఎందుకు కట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబ్బు చెల్లించడమంటే దొంగతనాన్ని అంగీకరించినట్లే కదా అన్నారు. దొంగతనం చేసి తప్పించుకోవాలని చూస్తే వదిలే ప్రశక్తే లేదన్నారు. 5000కు పైగా బస్తాలు మాయమైతే తెలియకుండా జరిగిందా..? కాకినాడ పోర్టు ద్వారా జరిగిన బియ్యం అక్రమ రవాణా గుట్టు మొత్తాన్ని బయటపెడతామన్నారు. ముందే లెటర్ ఇచ్చానని చెప్పుకోవడానికి పేర్ని నాని సిగ్గుపడాలన్నారు. విజిలెన్స్ అధికారులు పరిశీలన కోసం వెళ్తే తాళం వేసి పారిపోయి, అప్పటికప్పుడు హడావుడిగా లేఖ రాశారన్నారు. తూకంలో తేడా వస్తే ఒక క్వింటా, రెండు క్వింటాళ్ల తేడా వస్తుందని అంతే గానీ 200 టన్నుల తేడా ఎలా వస్తుందని నిలదీశారు. ఇంట్లో మహిళల్ని కూడా రోడ్డున పడేసిన విధానం చూస్తుంటే సిగ్గేస్తోందన్నారు. పేర్ని నాని గోదాము నిర్మాణమే అవినీతి సొమ్ముతో జరిగిందన్నారు. అధికారుల్ని అడ్డం పెట్టుకుని, ఉపాధి హామీ నిధుల్ని దుర్వినియోగం చేసి మట్టి తరలించుకున్నారని, అవినీతికి సహకరించిన అధికారుల్ని కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీ పేరుతో చేసిన దోపిడీని కాగ్ తమ నివేదికలో పేర్కొందన్నారు. అధికారం ఉందని అడ్డగోలుగా దోచుకుని, ఇప్పుడు తప్పించుకోవాలనుకుంటే కుదరదన్నారు. పేర్ని నాని ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రశక్తే లేదని, తప్పు చేసిన ప్రతి ఒక్కర్నీ శిక్షిస్తామన్నారు. దోపిడీలను బట్టబయలు చేసి ప్రజా కోర్టులో దోషిగా నిలబెడతామని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

# నగరంలో విస్తృతంగా వాహన తనిఖీలు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై, వాహనాధారులలో హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్, లా & ఆర్డర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో వాహనదారులపై విస్తృతంగా తనిఖీలను నిర్వహించారు.. ఈ తనిఖీలలో హెల్మెట్ ధరించని వాహనదారులను హెల్మెట్ వలన ఉపయోగాలను గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న జరిమానాలను వెంటనే చెల్లించాలని, మీ ఫోన్ లోనే జరిమానాలు చెల్లించవచ్చు అని తెలియజేస్తూ హెల్మెట్ పెట్టుకోకపోతే జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేసారు. సోమవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ ద్వారా పెండింగ్ చలానాలు, హెల్మెట్ ధరించని 656 మంది వ్యక్తుల నుండి రూ 2,58,155 రుసుము కలెక్ట్ చేయడం, ఒక వాహనం సీజ్ చేశారు. పెండింగ్ చలాన్లను https://echallan.parivahan.gov.in/index/accused-challan లింక్ ద్వారా చెల్లించవచ్చు, పెండింగ్ చలానాలు ఉన్న అందరికి మెసేజ్ లను పంపారు. ఆ మెసేజ్ లలో ఉన్న లింక్ ఓపెన్ చేసి అయినా కట్టచ్చు. అదే విధంగా అన్ని పోలీస్ స్టేషన్స్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. వాహనదారులు తమకు విధించిన చలాన్ లను 90 రోజులలో చెల్లించని యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. కావున మోటార్ సైకిల్ వాహనాధారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులందరు రహదారి భద్రత నియమాలు పాటించి పోలీస్ వారికి సహకరిస్తారని ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కోరారు.

## రాజ్యాంగంపై బీజేపీకి ఎటువంటి గౌరవం లేదు

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన వ్యక్తి కాదని వారు భారతీయులందరికీ ప్రీతిపాత్రుడని భారతీయులందరి సొత్తు అని అన్నారు ఇంత విద్వేషపూరితమైన అహంకారపు అధికార మదంతో మాట్లాడిన అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి పార్లమెంట్ సభ్యత్వం నుండి తక్షణమే తప్పించాలని భారత జాతికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా కోరారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీగా ప్రజాస్వామ్యం మీద రాజ్యాంగం పట్ల పూర్తి విశ్వాసమున్న పార్టీగా మేము దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.

## వైద్యరంగంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలి



**వత్సవాయి, మేజర్ న్యూస్ :** మండలంలో మంగొల్లు గ్రామానికి చెందిన (ప్రస్తుత నివాసం జగ్గయ్యపేట) ప్రభుత్వ ఉపాధ్యాయుడు నంద్రు పుల్లయ్య కుమారుడు నంద్రు విజయ్ కృష్ణ చైతన్య ప్రతిష్టాత్మకమైన కోల్ కతా ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో జనరల్ సర్జరీ విభాగంలో పీజీ మెడికల్ సీట్ (ఎంఎస్ ) సాధించిన సందర్భంగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ), యుటిఎఫ్ నాయకులు విజయకృష్ణ చైతన్య ను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ కష్టపడి చదివితే ఫలితాలు వాటంతటికవే వస్తాయని విజయ్ కృష్ణ చైతన్య రుజువు చేశారని, జగ్గయ్యపేట ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా నిలిచారని, ఇదే విధంగా కష్టపడి చదివి విజయ్ కృష్ణ చైతన్య వైద్య రంగంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. పుల్లయ్య కుమార్తె కూడా వైద్య విద్యార్థినిగా ఉన్నారు. మరో కుమారుడు ఇంజనీరింగ్ విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ సందర్భంగా పిల్లల ఉన్నత విద్యాభ్యాసం కోసం వారిని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడైన తండ్రి నంద్రు పుల్లయ్య ని కూడా తాతయ్య అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు, టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ ఎం కృష్ణయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జె సుధానంద్, యుటిఎఫ్ నాయకులు అల్లిక నరసింహారావు, జి ముక్తేశ్వరరావు, పి రవికుమార్, పెసరమెల్లి వెంకటేశ్వర్లు, ఎస్ డి రషీద, సిహెచ్ఎస్ఎన్ మూర్తి, డి రత్న ప్రసాద్, విసిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం పరమేశ్వరరావు, ఎల్ ఎండి నాయక్, బి ప్రసాద్, వి దుర్గాప్రసాద్, మునీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి సంధ్య ఉత్సవ్ 2024

**సంధ్య ఉత్సవ మేళా ఏర్పాట్లును అంగరంగ వైభవంగా చేయండి**

**విజయవాడ నగరపాలక సంస్థల కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పొదుపు సంఘాల సభ్యులకు నిర్వహించబోతున్న సంధ్య ఉత్సవ మేళాను అంగరంగ వైభవంగా జరిపించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు ఇచ్చారు. సోమవారం ఉదయం అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ విభాగం సిబ్బందితో టెలికాన్ఫరెన్సో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్వయం సహాయక బృందం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డిసెంబర్ 25 2024 నుండి డిసెంబర్ 30, 2024 వరకు మారీస్ స్టెల్లా కాలేజ్ విజయవాడ లో విజయవాడ నగరపాలక సంస్థ, మెప్మా వారు సంయుక్తంగా నిర్వహించబోతున్న సంధ్య ఉత్సవ 2024 ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని, ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ మినిస్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించబోతున్నారని, అందులో పొదుపు సంఘాల మహిళలు వాళ్ళు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శించడమే కాకుండా అమ్మకం చేస్తారు కాబట్టి వారికి సౌకర్యాలు కల్పించడంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, అనే వయసుల వారికి ఆకర్షించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు అనుగుణంగా సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# భవాని దీక్షల విరమణ బందోబస్త్‌ను స్వయంగా పర్యవేక్షిస్తున్న సీపీ





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** భవాని దీక్షల విరమణ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సోమవారం దుర్గా ఘాట్ సమీపంలోని మోడల్ గెస్ట్ హౌస్ లోని కమాండ్ కంట్రోల్‌లో సి.సి.కెమెరాల ద్వారా అన్ని ముఖ్య ప్రదేశాలలో భక్తుల రద్దీని పరిశీలించి ఆయా సెక్టార్ లో విధులు నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ముఖ్య ప్రదేశాలు అయిన వినాయక టెంపుల్, సీతమ్మ వారి పాదాలు, బస్టాండ్ రైల్వే స్టేషన్ మొదలగు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాల లైవ్ వీడియో లను పరిశీలించడం జరిగింది. అస్త్రం యాప్ ద్వారా నగరంలోని ట్రాఫిక్ రద్దీని పరిశీలించి ట్రాఫ్ఫిక్ అధికారులకు సూచనలు ఇస్తూ అప్రమత్తం చేసారు. ఈ క్రమంలో పోలీస్ కమీషనర్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి దుర్గా ఘాట్ నుండి మొదలు పెట్టి గిరి ప్రదక్షణ చేయు ప్రాంతాలైన కుమ్మరిపాలెం, సితార, మిల్క్ ప్రాజెక్ట్, చిట్టినగర్, శ్రీనివాస్ మహల్ సెంటర్, బ్రహ్మ వీధి గుండా రధం సెంటర్, వినాయక టెంపుల్ వరకు పరిశీలించి ఆయా ప్రదేశాలలో విధులు నిర్వహించు సిబ్బందికి భవాని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండేవిధంగా అంకితభావంతో విధులు నిర్వహించాలని అప్రమత్తం చేసారు. అనంతరం సీతమ్మ వారి పాదాలు సమీపంలోని హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి, భక్తుల కోసం అక్కడ ఏర్పాటు చేసిన వసతుల గురించి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేసారు. అధిక సంఖ్యలో భవాని భక్తుల వచ్చిన ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు హోల్డింగ్ ఏరియా విస్తరించేందుకు బారికేటింగ్ ఏర్పాటు చేయించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుతో పాటు, డి.సి.పి. గౌతమి షాలి, ఎ.డి.సి.పి. జి.రామకృష్ణ, ఏ.సి.పి. లు, ఇనస్పెక్టర్లు,, సిబ్బంది పాల్గొన్నారు.

# నడలేని స్థితిలో ఉన్న వారి ఆస్తుల రిజిస్ట్రేషన్‌లకు ఇళ్ల వద్దకే వెళ్లి సేవలు అందించాలి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : దీర్ఘకాలిక జబ్బులతో మంచానపడ్డ, నడలేని స్థితిలో ఉన్న, దివ్యాంగులకు సంబంధించిన ఆస్తుల రిజిస్ట్రేషన్ లకు రిజిస్ట్రార్లు వారి ఇళ్ల వద్దకే వెళ్లి సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ లకు బి.సి సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం సోమవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగాలతో మంచానపడ్డ, నడవని స్థితిలో ఉన్న, దివ్యాంగులు వారి ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం శరీరం సహకరించక రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. అటువంటి వారికి రిజిస్ట్రార్లు ఇళ్ల వద్దకే వెళ్లి సేవలు అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సంబంధిత అంశంపై మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రార్ ను అడగగా ఐ.జి వద్ద నుంచి తమకు అనుమతి రావాలని, లాప్టాప్ తీసుకు వెళ్ళడం ఇబ్బంది అని, వారి ఇళ్ల వద్ద నెట్ సౌకర్యం ఉండాలని, వైద్యుని ధ్రువీకరణ పత్రం కావాలని తెలిపారు. మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్ - 1 ని అడగగా మంచానబడ్డ,శరీరం సహకరించని, దివ్యాంగులను అంబులెన్స్ లో రిజిస్టర్ కార్యాలయాని కి తీసుకురావాలని, అటువంటి రిజిస్ట్రేషన్ లకు సుమారు రెండు నెలల కాల వ్యవధి పడుతుందని చెప్పడం జరిగిందన్నారు. దయనీయ పరిస్థితిలో ఉన్న రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్లు చేయవలసి ఉన్నప్పటికీ కారణాలతో సేవలందించకుండా మరుగున పెడుతున్నారని సుబ్రమణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అంశాన్ని పరిశీలించి తక్షణమే సేవాలందే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డిఆర్వోలకు వినతిపత్రం సమర్పించి నట్లుగా శేకుబోయిన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన్ను గోవిందు, పడమట కోటేశ్వరరావు,చోడవరపు సుబ్రహ్మణ్యం, బబ్బు, బోయిన మురళి, ఎం. పవన్ తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.



# దేశ ఆర్థిక అభివృద్ధి పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలే కారణం

మచిలీపట్నం, మేజర్ న్యూస్ : స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కూటమి నాయకులతో కలిసి సోమవారం స్థానిక మున్సిపల్ పార్క్ పక్కన పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనాడు భారతదేశం ఆర్థిక అభివృద్ధి సాధించిందంటే ఆనాటి పీవీ నరసింహారావు భారత ప్రధానిగా తెచ్చిన ఆర్థిక సంస్కరణలే కారణం అన్నారు. తెలుగువాడిగా పీవీ నరసింహారావు ఎన్నో పదవులు అధిరోహించారని మంత్రిగా ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించారన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా గ్లోబలైజేషన్ అమలు చేసి మన దేశం ఆర్థికంగా ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించుటకు కృషి చేశారని కొనియాడారు. అటువంటి మహనీయునికి మచిలీపట్నంలో విగ్రహం ఏర్పాటుకు గతంలో తాము చేసిన కృషిని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పీవీ నరసింహారావు తెలుగువారు గర్వించదగ్గ, తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఎనలేని సేవలందించిన గొప్ప ఆర్థికవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ధన్వంతరి ఆచార్య, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి పివి ఫణి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, మాజీ జడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## భవాని భక్తులకు సౌకర్యాలు పెంచండి

### వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** భవాని దీక్షలో విరమణ సందర్భంగా భక్తులకు సౌకర్యాలని పెంచాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం నాడు భవాని దీక్ష విరమణ విధుల్లో ఉన్న వారితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని భవాని భక్తుల రద్దీ పెరగటం వలన సౌకర్యాలను ఇంకొంచెం పెంచాలని, ఎప్పటికప్పుడు స్టాక్ లో వాటర్ బాటిల్స్ ఉండేటట్టు చూసుకోవాలని, స్నానాలకు ప్రకృతి కార్యకలాపాలకు ఉదయం పూట మరింత నీటి సరఫరాని అందజేసి భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలని, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, ఎప్పటికప్పుడు వర్కర్లతో పారిశుద్ధ్య నిర్వహణ చేసుకుంటూ ఉండాలని అన్నారు.

## సీఎం ఆదేశాలు అమలు చేయాలి



### రోడ్ల మరమ్మత్తులు వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంత్రి నాటికి ప్రధాన రహదారుల మరమ్మత్తులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే ఇప్పటి వరకూ పనులు మొదలు పెట్టించక పోవడం పట్ల ఆర్.అండ్.బీ అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కోడూరు - అవనిగడ్డ రోడ్డు రెండు రోజులలో మొదలు పెట్టిస్తామని నెలరోజుల నుంచి కాలం గడపడం ఎంతవరకు భావ్యమని ప్రశ్నించారు. బిల్లులు ఇస్తే మొదలు పెడ్తామని కాంట్రాక్టర్లు చెప్పడం సరి కాదన్నారు. పెట్టుబడి పెట్టి పని చేయలేని వారు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. తక్షణమే పనులు మొదలు పెట్టించాలని కోరారు.

## సెయింట్ జాన్స్ స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవరెండ్ జాషువా, పాస్టర్ఎఫ్రా విచ్చేసినారు. స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ అధ్యక్షత వహించగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలతో స్కూల్ క్యాంపస్ క్రిస్మస్ సంబరాలతో మారుమోగిపోయింది. పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు అందరినీ కలుపుకొని ముందుకు సాగినారని విద్యార్థులు అందరూ కూడా అలాగే అందరినీ కలుపుకుని వారి జీవితంలో పై స్థాయికి ఎదగాలని క్రీస్తు గురించి వివరించడం జరిగింది. రెవరెండ్ జాషువా మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుమని చెబుతూ పాపాల నుండి ప్రక్షాళన చేయడానికి దేవుడు ఈ లోకంలోకి వచ్చారని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999